క్లుప్తంగా

నూతన సీఐల నియామకం

షాద్‌నగర్ రూరల్‌కు లక్ష్మీరెడ్డి, చేవెళ్లకు లక్ష్మారెడ్డి


లక్ష్మీరెడ్డి


లక్ష్మారెడ్డి

షాద్‌నగర్: షాద్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణను సీపీఓ క్రైమ్ విభాగానికి బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈయ న స్థానంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐ గా పని చేస్తున్న కె.లక్ష్మీరెడ్డి బదిలీపై రానున్నారు.

చేవెళ్ల సీఐగా లక్ష్మారెడ్డి

చేవెళ్ల: చేవెళ్ల పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా ఇన్‌స్పెక్టర్ ఎం లక్ష్మారెడ్డిని నియమిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం రాత్రి సైబరాబాద్ పరిధిలోని పీఎస్‌లలో సీఐల బదిలీలు చేపట్టారు. ఈ బదిలీల్లో చేవెళ్ల సీఐ జె.వెంకటేశ్వర్లు ఆమనగల్లు ఎస్‌హెచ్‌ఓగా బదిలీ అయ్యారు.

చదువులో రాణిస్తేనే భవిష్యత్

టీపీసీసీ నేత శంకర్


ఆర్థికసాయం అందజేస్తున్న శంకర్

కొత్తూరు: చదువుల్లో ఉన్నతంగా రాణిస్తేనే విద్యార్థులకు చక్కని భవిష్యత్ ఉంటుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన విద్యార్థిని దెబెరా ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించింది. తల్లిదండ్రులు వ్యవసాయంపై ఆధారపడడంతో ఉన్నత విద్యకు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న వీర్లపల్లి శంకర్ ఆదివారం వారికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వసుంధరమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉపాధి కల్పించండి

సీపీఐ మండల కార్యదర్శి షకీల్

కొత్తూరు: మండల పరిధిలో కొనసాగుతున్న పరిశ్రమల్లో స్థానికుల చట్టప్రకారం ఉపాధి కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి షకీల్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల పరిధిలో వందల సంఖ్యలో పరిశ్రమలు కొనసాగుతున్నప్పటికీ యాజమాన్యాలు స్థానికులు సరైన ఉపాధి కల్పించడం లేదన్నారు. అర్హత, అనుభవంతో పాటుగా పలుకారణాలు చూపుతూ.. స్థానికులు ఉపాధి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి స్థానికులకు చట్టప్రకారం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యూజీడీ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ గౌస్

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాంపురలో నూతనంగా నిర్మిస్తున్న అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం కౌన్సిలర్ మహ్మద్ గౌస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, ఆసీఫ్ హుస్సేన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

ఉపసర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఉపసర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో జనగర్జన సభకు మండల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. సభకు వెళ్లినవారిలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అధ్యక్షులు నర్సింహ, అశోక్ కుమార్, నాయకులు జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండతండాలో నేనావత్ కొమిటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఆచారి సేవాదళం సభ్యులు ఆదివారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో నియోజకవర్గ బీజేపీ మీడియా కన్వీనర్ రవిరాథోడ్, ఆచారి సేవాదళం సభ్యులు మహేశ్, ఆనంద్, శ్రీనివాస్, కిట్టు, వంశీ, కరుణాకర్, సురేశ్, సక్రి, గోపి, నరేశ్, రవీందర్, రమేశ్ ఉన్నారు.

కొత్త పంచాయతీలు.. అద్దె భవనాలు



ఇరుకు గదిలో కాశీంబౌలి పంచాయతీ కార్యాలయం

పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం 500 జనాభా ఉన్న అనుబంధ గ్రామాలను, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చింది. నాలుగేళ్లు గడిచినా సొంత భవనాలు లేక పాలకులు ఇబ్బంది పడుతున్నారు.

- సొంత భవనాల కోసం ఏళ్ల నుంచి ఎదురుచూపులు
- అరకొర వసతుల మధ్య పాలన

మొయినాబాద్ రూరల్: కొత్త పంచాయతీల ఏర్పాటు చేసినా.. సొంత భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాలకు డ్వాక్రా, యువజన సంఘాల కమ్యూనిటీ భవనాల్లోని గదులను వాడుకుంటున్నారు. వాటిల్లోనూ వసతులు లేక సతమతమవుతున్నారు. అద్దె భవనాలు తీసుకున్నా మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు.

చిన్న పంచాయతీల్లో చిక్కులు

2018లో ప్రభుత్వం మండల పరిధిలో ఏడు కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. అప్పటికే 21 పంచాయతీలుండగా వీటికి అనుబంధ గ్రామాలైన కాశీంబౌలి, అప్పారెడ్డిగూడ, ఎత్ మార్‌పల్లి, అప్పోజిగూడ, రెడ్డిపల్లి, మోత్కుపల్లి, ఎల్కగూడ గ్రామాలను నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. వీటికి పాలనకు గ్రామాల్లోని డ్వాక్రా భవనాలు, యువజన సంఘాల భవనాలు, కమ్యూనిటీ హాల్స్, అద్దె భవనాల్లో పాలన కొనసాగిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా పంచాయతీ భవనాలకు మాత్రం నిధులు మంజూరు చేయడంలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


ఒకే గదిలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సామగ్రి

నాలుగింటికే నిధులు

ఏడు గ్రామాలకు గాను ఎత్‌మార్‌పల్లి, అప్పారెడ్డిగూడ, ఎల్కగూడ, అప్పోజిగూడ గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి నిధులు విడుదల చేశారు. ప్రతీ పంచాయతీకి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. మిగిలిన మూడు పంచాయతీలు కాశీంబౌలి, రెడ్డిపల్లి, మోత్కుపల్లి గ్రామాలకు నేటికి నిధులు మంజూరు కాలేదు.

మూడు పంచాయతీలకు మొండిచేయి

కొత్తగా ఏర్పడిన ఏడు గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఆరు నెలల క్రితం నాలుగు పంచాయతీలకు నిధులు మంజూరు కాగా.. నిర్మాణ దశలోనే ఉన్నాయి. మిగతా మూడు పంచాయతీల ఊసే ఎత్తడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మిగిలిన పంచాయతీ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని పంచాయతీ పాలక వర్గం, గ్రామాల సంఘాల సభ్యులు కోరుతున్నారు.

చెట్ల కింద సమావేశాలు



కాశీంబౌలి పంచాయతీ ఏర్పడి నాలుగున్నరేళ్లు అవుతోంది. ఇప్పటికీ సొంత భవనం లేదు. యువజన సంఘం కార్యాలయంలో ఓ ఇరుకు గదిలో ఏర్పాటు చేశాం. ఒకే గదిలో సర్పంచ్, కార్యదర్శితో పాటు గ్రామ పరిపాలనకు సంబంధించిన సామగ్రి, ఉంచారు. పంచాయతీ సమావేశాలను చెట్ల కింద నిర్వహిస్తున్నాం. ఇప్పటికైనా భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

– మహేందర్‌గౌడ్, సర్పంచ్, కాశీంబౌలి

నిధులు మంజూరైతేనే పనులు



2018లో కొత్తగా ఏడు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారు. అందులో ఆరు నెలల క్రితం నాలుగు గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి. మిగిలిన పంచాయతీలకు నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులను చేపడతాం.

– సంధ్య, ఎంపీడీఓ, మొయినాబాద్

పల్లెల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారంయాయన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొండోనిరాయి తండాలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసిందని అన్నారు. తద్వార పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ సరికొత్త పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్ నేనావత్ సుగుణ, దేవీ హన్య నాయక్, లంకాల రాములుగౌడ్, బుజ్జిబాబు నాయక్, వీరేషం, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఫరూఖ్‌నగర్‌లోని వివేకానంద కాలనీకి చెందిన గంద్రాతి సత్యనారాయణకు రూ.23వేలు, చటాన్‌పల్లికి చెందిన చెన్నలక్ష్మీపతికి రూ.32వేలు, షాద్‌నగర్ పట్టణానికి చెందిన పోగాకు శైలజకు రూ.58,500, శ్రీనివాసకాలనీకి చెందిన తులసీదరన్ నాయక్‌కు రూ.46,500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, నాయకులు బెంది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జమ్రుద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మొగిలిగిద్ద, రంగంపల్లిలో పర్యటన

మండల పరిధిలోని మొగిలిగిద్ద, రంగంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పురవీధుల మీదుగా తిరుగుతూ ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ఎంపీటీసీ సభ్యుడు శ్రీశైలం, విజయలక్ష్మి, లావణ్య, మహేశ్, తబ్రేజ్, రాకేశ్, పాండు, రవికుమార్, సుమతమ్మ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.


షాద్‌నగర్: గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

బ్రిడ్జి నిర్మాణ పనుల్లో వేగం పెంచండి


బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: మూసీ వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం ఆయన మోకిల-టంగుటూరు గ్రామాల మధ్య మూసీవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఇరు గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరమవుతాయని చెప్పారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, రవాణా సౌకర్యాలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలోటంగటూరు సర్పంచ్ గోపాల్, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్, నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రావు, లింగం తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శం

బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మండల విస్తారక్ ఇన్‌చార్జి శబరిగిరీశ్

షాబాద్: కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మండల విస్తారక్ ఇన్‌చార్జి శబరిగిరీశ్ అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శక్తి కేంద్రం ఇన్‌చార్జి కూతురు మహేందర్ ఆధ్వర్యంలో మాచన్‌పల్లి, రుద్రారం 190, 191 బూత్‌లో గడప గడపకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కేంద్ర పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని.. తెలంగాణ కేసీఆర్ కుటుంబపాలనలో బందీ అయిందన్నారు. తొమ్మిదేళ్ల నరేంద్రమోదీ సుపరిపాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని వివరించారు. ప్రపంచ దేశాలకు మన దేశాన్ని రోల్ మోడల్‌గా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీశైలం, విక్రమ్‌రెడ్డి, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్, మల్లేశ్, శివ, రాజశేఖర్ తదితరులున్నారు.

ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోంది..

చేవెళ్ల: మోదీ పాలనలో దేశం.. ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందని నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయుడు వర్రి తులసీరాం విజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని మిర్జాగూడలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కేంద్రం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించారు. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మడం లేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా తెలంగాణలో బీజేపీ ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తారక్ ఇన్‌చార్జి మహ్మద్‌హుస్సేన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధూకర్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, బూత్ కమిటీ ఉపాధ్యక్షుడు గోవర్ధన్, యోగేశ్, యాదయ్య, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీకాంత్, అభిలాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశాభివృద్ధి

శంకర్‌పల్లి: ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు వర్రి తులసీరాం అన్నారు. ఆదివారం ఆయన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మోకిల, మోకిల తండా, బుల్కారం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లలో మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రధాని పాలనకు మద్దతు తెలిపేందుకు 90909 02024 నెంబర్‌కు మిస్‌కాల్ ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధితో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, నాయకులు హరి, లోకేశ్, లింగం యాదవ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


షాబాద్: మాచన్‌పల్లి బీజేపీ నేతల ప్రచారం



చేవెళ్ల: కమ్మెటలో బీజేపీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి


గోపులారం గ్రామంలో వృద్ధులతో మాట్లాడుతున్న కేఎస్ రత్నం

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

శంకర్‌పల్లి: బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని మహారాజ్‌పేట్, గోపులారం, పిల్లిగుండ్ల, ఇరుకుంట తండా, దొంతాన్‌పల్లి గ్రామాల్లో పల్లె పల్లెకు రత్నం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉంటానని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించేందుకు పల్లె పల్లెకు రత్నం కార్యక్రమం చేపట్టామన్నారు. గ్రామాల్లో కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహ, మాజీ సర్పంచ్ శ్రీధర్, కుంటి యాదమ్మ, పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ధరణి ఐలయ్య, శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సామయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బయన్న, నర్సింహాచారి, శివరాజ్, లక్ష్మణ్‌నాయక్, ప్రతాప్‌రెడ్డి, జంగయ్య, చంద్రశేఖర్, విఠల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ విద్యలతో ఆత్మవిశ్వాసం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: యుద్ధ విద్యలు నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పతంజలి యోగా కేంద్రంలో జపాన్ షాటోఖాన్ కరాటే అసోయేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో కరాటే లో శిక్షణ పొందిన వారికి ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో యుద్ధ విద్యలు నేర్చుకోవడం అంతే ప్రధానమన్నారు. కరాటే సాధనతో ఆరోగ్యంతో పాటుగా, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఆపద సమయంలో ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు యుద్ధ విద్యలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు బాలకృష్ణ, ఖాజాపాషా, జంగయ్య, శ్రీనివాస్, యాదయ్య, కృష్ణ, రాము, కరీం, దేపల్లి అశోక్‌గౌడ్, వంశీకృష్ణ, పల్లె హన్మంతు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

దశాబ్దకాలంగా నిలిచిన పనులు

బంట్వారం: అంగన్‌వాడీ భవన నిర్మాణం పనులు నిలిచిపోయి దశాబ్ద కాలంగా మొండి గోడలతో దర్శనమిస్తున్నా.. సంబంధిత ఐసీడీఎస్ అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి. మద్వాపూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం అవసరమైన నిధులు జెడ్పీ నుంచి మంజూరయ్యాయి. నాడు పనులు చేపట్టిన గుత్తేదారు.. లెంటల్ లెవల్లోనే పనులను నిలిపి వేశారు. ఏళ్ల తరబడి పనులు పూర్తికాకపోవడంతో ఇటుక గోడల్లో మొక్కలు మొలిచి, ఏపుగా పెరుగుతున్నాయి. అయినప్పటికీ పనులు ప్రారంభించే దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు. దీంతో అంగన్‌వాడీ కేంద్రం నాటి నుంచి పాఠశాల భవనంలో కొనసాగుతోంది. పదేళ్ల కిందటే నిధులు మంజూరైనప్పటికీ పనులు మధ్యలో నిలిపి వేశారని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే నిర్మాణ పనులు చేపట్టి, భవనం వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

చేవెళ్ల: మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ, కురుమ సంఘం బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు సత్తి, ప్రధాన కార్యదర్శి టి.కుమార్‌లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండలకేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమాలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు సబితారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు.

చౌరస్తా విస్తరణ ఏమైంది?

ఎంపీటీసీల సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ

నందిగామ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నర్సప్పగూడ రోడ్డు చౌరస్తాను విస్తరిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని ఎంపీటీసీల సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నర్సప్పగూడ, అంతిరెడ్డిగూడ గ్రామాలతో పాటు స్థానిక పరిశ్రమలలో పనిచేసే కార్మికులు వందలాదిగా ప్రయాణిస్తుంటారు. దీంతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డు దాటే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పనులకు శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు ప్రగల్భాలు పలికి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి చౌరస్తాను విస్తరించాలని డిమాండ్ చేశారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

రక్త మైసమ్మ ఆలయ చైర్మన్ నర్సింహారెడ్డి

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని రక్త మైసమ్మ ఆలయ చైర్మన్ గంట నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన అమ్డాపూర్ రక్త మైసమ్మ ఆలయ ఆవరణలో బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అమ్డాపూర్, కాశింబౌలి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 12న పోచమ్మకు, 13న రక్తమైసమ్మకు బోనాలు సమర్పించేందుకు తీర్మానం చేశారు. ఈ సంమావేశంలో కాశింబౌలి సర్పంచ్ మహేందర్‌రెడ్డి, అమ్డాపూర్ నాయకులు పాండురంగారెడ్డి, కృష్ణగౌడ్, నర్సింహాచారి, వెంకట్‌రెడ్డి, గోపీకృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అనిమిరెడ్డి, నాగేశ్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రతీ పంచాయతీకి పదివేల చొప్పన..

కొందుర్గు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రతీ పంచాయతీలో 10 వేల మొక్కలు పెంచుతున్నారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని 22 పంచాయతీలకు గాను 2.20 లక్షల మొక్కలు, జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని 24 గ్రామపంచాయతీలకు 2.40 లక్షల మొక్కలను ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో పెంచుతున్నారు. నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరిగేందుకు వన సేవక్‌లు క్రమం తప్పకుండా నీళ్లు పట్టడంతోపాటు, గడ్డి మొక్కలను లేకుండా చూడాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి.

నాటేందుకు సిద్ధంగా..

ఈ నర్సరీల్లో నీడనిచ్చే మొక్కలు వేప, కానుగ, టేకు, మునగ, అల్ల నేరేడు, చింతతోపాటు పూల మొక్కలు గులాబీ, మందారం మొక్కలను పెంచుతున్నారు. కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవిపల్లి, చిన్నఎల్కిచర్ల, మహదేవ్‌పూర్, ఆగిర్యాల, తంగెళ్లపల్లి, జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ, పద్మారం, ధర్మానాయక్‌తండా, వాచ్యాతండా, ఎదిర గుంజల్‌పహాడ్ గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఈ మొక్కలను వర్షాలు కురిసిన వెంటనే నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.


కొందుర్గు నర్సరీలో మొక్కలకు నీరు పడుతున్న వనసేవక్

విద్యుత్ వైర్లకింద నాటొద్దు



నాటిన ప్రతీ మొక్కను బ్రతికించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. మొక్కలను రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. చేయిచేయి కలిపితేనే చెట్లను పెంచడం సాధ్యం. చెట్టు ఉంటేనే జీవరాశి మనుగడ సాధ్యం. మొక్కలను సాధ్యమైనంత వరకు మొక్కలను విద్యుత్ వైర్ల కింద నాటకుండా చూడాలి.

– ఆంజనేయులు, ఎంపీడీఓ, కొందుర్గు